పత్రికాప్రకటన కాకినాడ, ఆగష్టు 13, 2018.

మీకోసంలో అర్జీదారులనుండి వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేటులో నిర్వహించిన మీకోసంనకు 247 అర్జీలు, ఫిర్యాదులు జాయింట్ కలక్టరు మల్లిఖార్జున, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి స్వీకరించి పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు అందజేసారు. ఇళ్లస్థలాలు, ఇళ్లు, పింఛన్లు, భూమి తగాదాలు కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు తదితర అర్జీలు రాగా వాటిని ఆయా శాఖల అధికారులకు జాయింట్ కలక్టరు అందజేసి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని మండలాలకు, ఆయా గ్రామాలకు సంబంధించి అర్జీలపై వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆర్.డి.ఓలు, సబ్ కలక్టర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాయింట్ కలక్టరు తగు ఆదేశాలు జారీ చేసారు.

అయినవిల్లి మండలం తొత్తరమూడికి చెందిన కుడుపూడి మంగయ్యమ్మ సర్వే నెం.179-1-బిలోగల తన భూమిని ముమ్మిడివరం మండలం తానే లంకకు చెందిన మాగాడి సూర్యనారాయణ ఆక్రమించి పాకవేసాడని తొలగించి నాభూమిని అప్పగించాలని తహసిల్ధారుకు అర్జీ పెట్టుకొన్నానని న్యాయంచేయాలని జె.సికి అర్జీని సమర్పించగా అయినవిల్లి తహసిల్ధారును విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆదేశించారు.

ఎటపాకమండలం మద్దులగూడెం గ్రామానికి చెందిన నక్కాసూరిబాబు తనకు 5 ఎకరముల భూమి ఉందని అందులో 1-68 సెంట్లుకు పట్టాదారు పాసుపుస్తకము ఇచ్చారని మిగిలిన భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని జె.సికి అర్జీని అందజేయగా ఎటపాక తహసిల్ధారును విచారణ జరిపి కొత్తగా వచ్చిన ప్రభుత్వ సూచనల ప్రకారం చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు ఆదేశించారు.

అల్లవరం మండలం తూర్పులంక గ్రామానికి చెందిన మట్టపర్తి మురళీలక్ష్మి తన ఇంటి ముందు స్థలంలో కడలిసత్యనారాయణ, కడలి కాళీప్రసాద్ మరుగుదొడ్లు నిర్మించి మురుగునీరు వదులుతున్నారని, దానివలన తన పిల్లలకు తరచు అనారోగ్యాలు వస్తున్నాయని మంచినీరు కుళాయి కూడా అక్కడే వుందని మరుగుదొడ్లను తొలగించాలని జాయింట్ కలక్టరుకు అర్జీని అందజేయగా పంచాయితీ సెక్రటరీని పంపించి విచారణ జరిపి పరిష్కరించాలని జిల్లా పంచాయితీ అధికారిని జాయింట్ కలక్టరు ఆదేశించారు. ఎటపాక మండలం నర్సింగపేట గ్రామానికి చెందిన మర్మంయర్రమారయ్య, కార్సాముత్యాలక్క తదితరులు గిరిజన భూములు గిరిజనేతరులు బదలాయింపు చెల్లింపులు విషయమై పరిష్కరించాలని జాయింట్ కలక్టరుకు అర్జీని సమర్పించగా ఎటపాక సబ్ కలక్టరును విచారణ జరిపి పరిష్కరించాలని జె.సి ఆదేశించారు.

మండపేట మండలం ఏడిద గ్రామానికి చెందిన సరికొప్పుల లక్ష్మి సర్వే నెం.787/6లో 34 సెంట్ల భూమి ఉండగా 17 సెంట్లుకు పట్టాదారు పాస్ పుస్తకం ఇచ్చారని మొత్తం 34 సెంట్లుకు పట్టాదారుపాసు పుస్తకం ఇవ్వాలని జాయింట్ కలక్టరుకి అర్జీని అందజేయగా మండపేట తహసిల్ధారును విచారణ జరిపి పరిష్కరించి నివేదిక సమర్పించాలని జె.సి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ ఎస్.మల్లిబాబు, డ్వామా పి.డి జి.రాజకుమారి, వ్యవసాయశాఖ జె.డి కె.ఎస్.విప్రసాద్, సర్వే ఎడి నూతనకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)